01ATP15F_01ATP15F.qxd 15-05-2025 PM 11:27 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 16 మే 2025 పేజీలు : 04


## మడకశిర మున్సిపల్ చైర్మన్ పీఠం.. తెదేపా కైవసం !



మున్సిపల్ చైర్మన్ పదవికి ఓటింగ్ చూపిస్తున్న ఎమ్మెల్యే రాజు, కౌన్సిలర్లు,

**మడకశిర టౌన్, మే 15 ప్రభాతవార్త,**

మడకశిర మున్సిపల్ ఛైర్మన్ పదవి తెదేపా కైవసం అయ్యే అవకాశాలు లాంఛనంగా కనిపిస్తున్నాయి. నగర పంచాయతీలో 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా 15, టిడిపి పార్టీ 5 స్థానాలను గెలుచుకున్నాయి. ఛైర్పర్సన్ వైకాపా కౌన్సిలర్ లక్ష్మీనరసమ్మ కొనసాగారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఏడుగురు వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఇప్పటికే టిడిపి పార్టీకు వైకాపా కౌన్సిలర్లతో కలిపి మొత్తం 12 మంది మద్దతుగా ఉన్నారు. వీరితోపాటు మరొకఇద్దరు మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే ఓటు కూడా ఉండటంతో మొత్తం 15 మంది తెలుగుదేశం పార్టీకు మద్దతు ఇచ్చారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో ఆర్డీఓ ఆనందకుమార్ ప్రిసైడింగ్ అధికారిగా అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది.

ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి 15వ వార్డు కౌన్సిలర్ నరసింహారాజుకు దక్కనున్నట్లు తెలిసింది. ఈ అవిశ్వాస తీర్మానంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, కౌన్సిలర్లు నరసింహ రాజు, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ,సుభద్ర నాగేంద్ర, ఉమా శంకర్, ప్రియాంక ,పార్వతి, సుజాత, శ్రీనివాసులు ,ప్రభావతి ఖి సుధాకర్ నాయక్, సీనప్ప, లక్ష్మయ్య, సిద్ధప్ప, అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## పార్టీ కార్యకర్తలే టిడిపికి పునాది

**- ఏ ఒక్క కార్యకర్తను విస్మరించం- వైకాపా పెట్టిన అక్రమ కేసులపై సమీక్ష - రాష్ట్ర మంత్రి నారా లోకేష్**



మంత్రి నారా లోకేష్ మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన నాయకలు,కార్యకర్తలు

**గుత్తి, మే 15 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీకి దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా బలమైన కార్యకర్తలు వున్నారని వారే పార్టీకి పునాది అని పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌స్పష్టంచేశారు. పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను విస్మరించబోమని అధిష్టానం వారికిఅండగా వుంటుందని ఆయన అన్నారు. స్థానిక మాసినేని హైస్కూల్ ఎదురుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గం పార్టీకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపి అంబికాలక్ష్మినారాయణ, టిడిపి జిల్లాఅధ్యక్షులు వెంకట శివుడుయాదవ్‌తోకలిసి మంత్రి నారాలోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ యువగళంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూశానని వాటి పరిష్కారానికి ఎన్‌డిఏ కూటమి కృషి చేస్తోందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెద్దసంఖ్యలో సంస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా డిఎస్‌సి ప్రకటించారన్నారు. 16 వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అయితే వైకాపాపార్టీ నిరుద్యోగ యువత ఆశలను నీరు కార్చే రీతిని డిఎస్‌సిని అడ్డుకునేందుకు సుప్రీం కోర్టు వరకు వెళ్లిందని విమర్శించారు. దుష్ట వైకాపాప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 15వేల మందికిపైగా టిడిపి కార్యకర్తలపై 3 వేలకు పైగా అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఈ అక్రమ కేసుల వ్యవహారంలో సమీక్షించి వాటి పరిష్కారానికి అధిష్టానం కృషిచేస్తోందన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీమేరకు ఫించన్లు పెంచామని, ఉచిత సిలిండర్లు అందిస్తున్నామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లికివందనం పథకాలను అమలు చేస్తామన్నారు. 75ఏళ్ల వయసులో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 54రోజుల పాటు జైలులో నిర్బంధించారని ఆయనవిమర్శించారు. దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలకు వైకాపాబలైందన్నారు. స్థానికంగా వున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం 2023-24 సంవత్సరంలో భవిష్యత్తుకు గ్యారంటీ అన్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన పార్టీ కార్యకర్తలను గుర్తించి వారికి ఉత్తమకార్యకర్తలుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం కార్యకర్తలతో ఫోటోలుదిగి వారిలో ఉత్సాహాన్నినింపారు. ఈకార్యక్రమంలో పార్టీఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్,గుమ్మనూరునారాయణస్వామి, పార్టీ కన్వీనర్లు బద్రివలి, ఎంకెచౌదరి, తెలుగుయువత మండల కన్వీనర్ సుధాకర్‌నాయుడు, డాక్టర్‌సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు, జక్కలచెరువు ప్రతాప్, చికెన్ శీనా, రమేష్, వాల్మీకి సుధాకర్, డాక్టర్ శంకర్‌మహదేవ్, రియాజ్, మద్దిలేటి, తిమ్మప్ప, గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






## ఏపి ఈ సెట్ ఫలితాలు విడుదల

**- సత్తా చాటిన బాలురు - క్వాలిఫై అయిన 93.26శాతం విద్యార్థులు**



ఏపి ఈ సెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సెట్ చైర్మన్ సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, మే 15 ప్రభాతవార్త**

ఎపి ఈ సెట్ 2025 ఫలితాలను గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ట్విట్టర్ ద్వారా విడుదల చేయగా, ఏపి ఈసెట్ చైర్మన్, జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు జేఎన్‌టియుఏలో అధికారికంగా విడుదల చేశారు. ఏపి ఈ సెట్‌కు 34,228మంది విద్యార్థులు హాజరు కాగా 31,922మందిక్వాలిఫై కాగా, 93.26 శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లుచైర్మన్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. ఏపి ఈసెట్‌లో బాలురు అత్యధిక విభాగాలలో మొదటి ర్యాంక్‌లను సాధించారు. అగ్రికల్చర్, ఇంజినీరింగ్ విభాగంలో నళిని, బయోటెక్నాలజీలో దాసరి భవాని శంకర్, సెరామిక్ టెక్నాలజీలో కార్తిక్, కెమికల్ ఇంజినీరింగ్‌లో శశాంక్, సివిల్ ఇంజినీరింగ్‌లో బాలరాజు, కంప్యూటీర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో శ్రీరామ తేజ, ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మాకర్, ఎలక్ట్రానిక్, కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రేవతి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎస్టిమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రాకేష్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో కార్తిక్, మెటలాజికల్ ఇంజినీరింగ్ విభాగంలో అభిషేక్, మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో బాలమహేష్, డిఎస్‌సి మేథమేటిక్స్‌లో గంగాభవాని, ఫార్మసీ విభాగంలో కీర్తిలు మొదటి ర్యాంకులు సాధించారు. పరీక్ష ఫలితాల కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, కన్వీనర్ దుర్గా ప్రసాద్, భానుమూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల లక్ష్య సాధనకు తప్పని తిప్పలు...!

**- జూన్ పదో తేదీకి 9711 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం**

**- ఇప్పటి వరకు 4006 గృహ నిర్మాణాలు మాత్రమే పూర్తి**

**- మరో 25 రోజుల్లో ముగియనున్న గడువు**

**- అధికారులు అవగాహన కల్పిస్తున్న ముందుకు రాని లబ్దిదారులు**



లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్న పీడీ ఎం.శైజల

**అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణ పథకం కింద గృహ నిర్మాణాల లక్ష్యం ముందుకు సాగడం లేదు. గత ఎడాది జూన్ 1 నుండి ఈ ఏడాది 10వ తేదీ వరకు 9711 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యం నిర్దేశించింది. అయితే ఇప్పటి వరకు 4006 గృహ నిర్మాణాలు మాత్రమే పూర్తి అయ్యాయి. మరో 25 రోజుల్లో గడువు ముగియనుండటంతో అధికారులు లక్ష్యం చేరుకోవడానికి సతమతమవుతున్నారు. గృహ నిర్మాణాలపై అధికారులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నప్పటికీ లబ్దిదారులు ముందుకురాలేకపోవడంతో లక్ష్య సాధన కష్టంగా మారింది.

ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణ పథకం కింద అనంతపురం జిల్లాలో గత ఎడాది జూన్ 1 నుండి ఈ ఎడాది జూన్ 10వ తేదీ నాటికి 9711 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. ఒక గృహ నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, అర్బన్‌లో అయితే రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేలు, రూరల్‌లో అయితే కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద రూ.30 వేలు చెల్లిస్తుంది. లబ్దిదారులకు ఆర్థిక భారం తగ్గించాలనే మంచి ఉద్దేశ్యంతో అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు రుపాయిలను చెల్లించనుంది. అయితే గృహ నిర్మాణ శాఖ అధికారులు వారి వారి పరిధిలోని గృహా నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రతి రోజు లబ్దిదారుల వద్దకు వెళ్లి గృహనిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. అయితే చాలా మంది లబ్దిదారులు ముందుకు రావడం లేదని తెలిసింది. అయితే ఇప్పటి వరకు 4006 గృహా నిర్మాణాలు మాత్రమే పూర్తి అయ్యాయి. ఇంకా 5722 గృహ నిర్మాణాలను కేవలం 25 రోజుల్లో (జూన్ 10) పూర్తి చేయాల్సి వుంది. అయితే గడువు లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి అధికారులు నానా తిప్పలు పడుతున్నారు. ఒక వేళ లక్ష్యం చేరుకోలేకపోతే ఉన్నతాధికారులు ఏమైనా శాఖపరమైన చర్యలు తీసుకుంటారోనని భయాందళనకు కూడా గురవుతున్నారు. అయితే గడువు లోపు లక్ష్యం నేరవేరుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

**లక్ష్య సాధనకు కృషి చేస్తాం: గృహ నిర్మాణశాఖ పీడీ ఎం.శైలజ**



.ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణ పథకం కింద గత ఎడాది జూన్ 1 నుండి ఈ ఏడాది జూన్ 10వ తేదీ నాటికి 9711 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం ఇచ్చింది. ప్రతి రోజు లబ్దిదారుల వద్దకు వెళ్లి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాము. అలా ఇప్పటి వరకు 4006 గృహా నిర్మాణాలు (41.25 శాతం) పూర్తి చేశాము. ఇంకా 5722 గృహ నిర్మాణాలు పూర్తి చేయాల్సి వుంది. గడువు లోపు లక్ష సాధన కోసం కృషి చేస్తాం.

## ఇద్దరు స్నేహితుల బంధం పిల్లల పెళ్లితో మరింత బలపడింది

**- నేడే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహం**

**- బాహుబలి సినిమా సెట్టింగుల తరహాలో వివాహ వేడుక ఏర్పాట్లు - రాష్ట్ర గవర్నర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు రాక**

**- పెళ్లికి 100 మంది ఎమ్మెల్యేలు వస్తారని అంచనాలు - ఎమ్మెల్యే కుమార్తె పెళ్లితో బాగుపడ్డ రోడ్లు**



ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె పెళ్లి వేడుకలకు ముస్తాబైన కళ్యాణ వేదిక



వియ్యంకులతో ఎమ్మెల్యే సురేంద్రబాబు దంపతులు

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో**

ప్రముఖ కాంట్రాక్టర్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె చరిత-రాహుల్‌ల వివాహం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో అయ్యప్ప స్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వివాహ వేదిక అంగరంగ వైభవంగా ముస్తాబైంది. కళ్యాణ వేదికను బాహుబలి సినిమా సెట్టింగుల సురేంద్రబాబు మేనల్లుడు అవినాష్, ధర్మతేజ తదితరులు దగ్గరుండి పెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శ్రీనగర్ కాలనీలో నూతనంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు నిర్మించిన గృహ సముదాయం కూడా ఈ పెళ్లితో గృహ ప్రవేశం చేసినట్లైంది. అనంతపురం శివారులోని రామ్‌నగర్ 80ఫీట్ రోడ్డు చివరలో అయ్యప్పస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికకు



పెళ్లి ఏర్పాట్లలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

తరహాలో ఏర్పాటు చేయడం ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డు చివరి భాగంలో కళ్యాణ వేదికను గత కొన్ని రోజులుగా సర్వ శక్తులు ఒడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ అనే ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేతలుగా అమిలినేని సురేంద్రబాబు(ఎమ్మెల్యే), ముత్తినేని రాజ్‌గోపాల్ ఉన్నారు. సురేంద్రబాబు, రాజగోపాల్ మిత్రులు, వ్యాపార రంగంలో వారి ఇద్దరి మధ్య ఎంతో అనుబంధం ఉంది. ప్రస్తుతం సురేంద్రబాబు కుమార్తె చరితను రాజ్‌గోపాల్‌కుమార్ కుమారుడు రాహహుల్‌కి ఇచ్చి పెళ్లి చేస్తుండటంతో ఇద్దరు స్నేహితుల మధ్య ఉన్న బంధం మరింత బలపడనుంది. పెళ్లి ఏర్పాట్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు, రాజ్‌గోపాల్, వచ్చిపోయే అతిథులు, ప్రముఖులు ఇతర నాయకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్‌ని కూడా పోలీసు అధికారులు మార్పులు చేర్పులు చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె చరిత-రాహుల్ వివాహ కార్యక్రమం శుక్రవారం జరుగుతుండటంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రముఖులు, ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు 100 మంది దాకా ఎమ్మెల్యేలు వస్తారని ఎమ్మెల్యే బంధువుల అంచనా, ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు నారాలోకేష్, అచ్చెన్నాయుడు, అనగాని ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, భరత్ తదితర ఎందరో మంత్రులు, శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన నూతన వధువరులను ఆ శీర్వదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

**పెళ్లితో బాగుపడ్డ రోడ్లు :** ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డు ఎగువభాగంలో అయ్యప్ప స్వామి గుడివద్ద వరకు శ్రీనగర్ కాలనీలో రోడ్లు బాగా వేయించినట్లు ఆ ప్రాంత వాసులు తెలిపారు. పెళ్లి పుణ్యాన మా రోడ్లు బాగు పడ్డాయని, రోడ్లు ఆకర్షణీయంగా తయారయ్యాయని ఆ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు అనంతపురం నగరంలో తిరంగా ర్యాలీ

**- హాజరుకానున్న మంత్రి నారా లోకేష్**



నగరంలో ర్యాలీకి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

**అనంతపురం, మే 15, ప్రభాతవార్త బ్యూరో**

ఈనెల 17న ఉదయం అనంతపురం నగరంలో తిరంగా ర్యాలీ కార్యక్రమం ఉంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ జరుగుతుంది.. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోఅనంతపురం జిల్లా టిడిపి పరిశీలకుడు కోవెలమూడి నాని, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టిడిపి నాయకులు ఉన్నారు..



02ATP27_02ATP27.qxd 15-05-2025 PM 11:17 Page 1



# వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

- మెరుగైన వైద్య సేవలు అందించండి
- హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డి,సి,హెచ్ రవికుమార్



వైద్యులు, సిబ్బందికి సూచనలు ఇస్తున్న డి,సి,హెచ్ రవికుమార్, ఎమ్మెల్యే పి,ఏ వీరయ్య.

**హిందూపురం టౌన్ మే 15 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అనంతపురం ఉమ్మడి జిల్లా డి,సి,హెచ్ డాక్టర్ పాల్ రవికుమార్ వైద్యులు వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం డిసిహెచ్ రవికుమార్ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పి,ఏ వీరయ్య తో కలిసి హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. నూతన ఆసుపత్రి పైభాగంలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనులు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డు, గైనకాలజీ తదితర వార్డులను స్వయంగా వెళ్లి తనిఖీ చేసి శుభ్రత పాటించాలని తెలిపారు. అనంతరం డిసిహెచ్ రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిలో ఎక్కువ శాతం నార్మల్ డెలివరీలు చేయాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు అత్యవసరమైతే తప్ప సిజరెన్లు చేయకూడదని అన్నారు. చిన్నపిల్లల వైద్యులు పిల్లలకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని సూచించారు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్ష మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆసుపత్రి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని దానికి తగినట్టుగా వైద్యుల పనితీరు ఉండాలని అన్నారు. వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. సిబ్బంది కొరతను అతి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని ఆసుపత్రి ఆవరణలో దొంగతనాలు, పిల్లలను ఎత్తుకుపోవడం వంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆ విధంగా సూపరెంట్ కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. అదేవిధంగా రోగులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. గుండె జబ్బులకు అవసరమైన ఇంజక్షన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ప్రజలకు చాతి నొప్పి వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి ఈసీసీ తీయించి అవసరమైతే 40 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజల దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో అన్ని సౌకర్యాలతో మోడరన్ మార్చురీ ఏర్పాటు చేసేందుకు నివేదికలు పంపినట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్యులు కానీ, వైద్య సిబ్బంది కానీ రోగుల దగ్గర వైద్య సేవలు అందించినందుకు డబ్బులు అడిగినా, మందులు బయట తెచ్చుకోవాలని తెలిపిన, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిని ఇంటికి పంపించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. డి,సి,హెచ్ వెంట ఆసుపత్రి సూపరింటెంట్ లింగన్న, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# స్థానిక సంస్థలకు నిధులు కేటాయించండి



అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్‌తో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

**హిందూపురం మే 15 ప్రభాతవార్త**

స్థానిక సంస్థలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని 16వ ఆర్థిక సంఘం సమావేశంలో హిందూపురం మున్సిపల్ చైర్పర్సన్ డి,ఈ రమేష్ కుమార్ 16 ఆర్థిక సంఘం సభ్యులు సౌమ్య కాంతి గోష్ కు వినతి పత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల అభివృద్ధి మరియు నిధుల కేటాయింపు విషయం కోసం 16వ ఆర్థిక సంఘం సమావేశం తిరుపతిలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి,ఈ రమేష్ కుమార్ 16వ ఆర్థిక సంఘం కు పలు ప్రతిపాదనలు చేశారు. 15వ ఆర్థిక సంఘంలో మున్సిపాలిటీలకు కేటాయించిన నిధులలో టైడ్ నాన్ టైడ్ గ్రాంట్లుగా విభజించారని నాన్ టైట్ గ్రాంట్ లో మున్సిపాలిటీలు అభివృద్ధి కోసం రోడ్లు కాలువల నిర్మాణం చేయదలచినప్పుడు మున్సిపాలిటీలు ఇప్పటికే బకాయి పడ్డ విద్యుత్ చార్జీలు ఇతరత్ర అప్పులకు జమ అవుతున్నాయని కనీసం ఈ పదహారవ ఆర్థిక సంఘం నిధులైన ఎటువంటి షరతులు లేకుండా కేవలం అభివృద్ధి పనులకే వాడుకోనేల మార్పులు చేయాలన్నారు అనేక మున్సిపాలిటీలలో విద్యుత్ చార్జీలు పెనుబారంగా తయారు అయిందని ఆదాయంలో ఎక్కువ శాతం విద్యుత్ చార్జీలు చెల్లించడానికి సరిపోతుందని ప్రభుత్వం విద్యుత్ చార్జీల బకాయిలు ఒకేవిదానంలో చెల్లించి స్థానిక సంస్థలకు ఊరట కలిగించాలన్నారు. అలాగే సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనాభాకు అనుగుణంగా పట్టణాలు విస్తరణ అనుగుణంగా ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు శాతం పెద్ద ఎత్తున పెంచాలని తద్వారా అభివృద్ధి చెందుతున్న కొత్త కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం స్థానిక సంస్థలకు దక్కుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన స్టాంప్ డ్యూటీలు సర్ చార్జీలు నేరుగా ఆయా స్థానిక సంస్థల ఖాతాలో జమ చేయడం ద్వారా స్థానిక సంస్థలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అభివృద్ధి పనులలో ప్రభుత్వానికి చెల్లించే 18 శాతం జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా జరిగే రోడ్డు విస్తరణలో ఆర్థిక సంఘం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

**కనేకల్లు, మే 15 ప్రభాతవార్త**



కణేకల్ మండలం ఎర్రగుంట గ్రామ వాస్తవ్యులు చిన్నవన్నూరుప్ప గారి కుమారుడు కె,సోమశేఖర్ గౌడ కె, శైలజ ల వివాహానికి జక్కలవడికి గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కల్యాణమండపం నందు జరిగిన వివాహ మహోత్సవానికి రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.అ ఈ వివాహ బంధముతో ఒకటైన మీరిద్దరూ అనున్యంగా ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మండల నాయకులు, పాటిల్ నాగిరెడ్డి. ఎర్రగుంట కేశవరెడ్డి. మండల కన్వీనర్ పాటిల్. బ్రహ్మానంద రెడ్డి వేమన్న ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి ఎంద్రకాయల వంద్రప్ప రామిరెడ్డి.గిర్రపరెడ్డి భీమిరెడ్డి రమేష్ హెచ్ హనుమంతు లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

**డి. హిరేహాళ్ మే 15 ( ప్రభాతవార్త )**



సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్య విద్యా బోధకులు కెంచె లక్ష్మీనారాయణ

బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు వివాహాలు చేయడం హేయమైనదని, చట్ట వ్యతిరేకమని దుష్పంప్రదాయమని ఆరోగ్య విద్యబోధకులు కెంచెలక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో కిషోర్ బాలికలకు, గర్భవతులకు బాల్య వివాహ నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆడుతూ, పాడుతూ చదువుకునే వయసులో బాలికలకు పెళ్లి చేసి వారి జీవితాలను నాశనం చేయరాదని ఆయన సూచించారు. వారి జీవితాలు దుర్భరం కావడమే కాకుండా వారికి జన్మించే సంతానం కూడా అనారోగ్యంగా జన్మించి భవిష్యత్ తరం అనారోగ్యంతమైన సమాజానికి కారణమవుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. లింగ నిర్ధారణ, బాల్య వివాహాలు నిరోధించడం ద్వారా భవిష్యత్ తరాలు వృద్ధిచెంది ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య సహాయకురాలు మేరీ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు రాధమ్మ, నరసమ్మ, ఆశా కార్యకర్త మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగా ప్రసన్న వెంకటరమణస్వామి కళ్యాణోత్సవం

**రాయదుర్గం, మే 15 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంలోని కోట ఏరియాలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి కళ్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మద్యాహ్నం శ్రీవారి కల్యాణం జరిపించారు. అరవా వంశానికి చెందిన పద్మశాలీ ఆడపడచైన బాలికతో శ్రీవారి కల్యాణం జరిపించడం ఇక్కడ అనాదిగా వస్తున్న ఆచారం. ప్రతీ ఏడాదీ కొనసాగినట్టుగానే ఈసారి ఈ సాంప్రదాయాన్ని కొనసాగించారు. ముందుగా ఉదయం నేసేపేటలోని పెళ్లికూతురైన బాలిక శ్రీధన్య ఇంటికివెళ్ళి మేళతాలాలు, బాజాభజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులు తరపున ఆయన తనయుడు కాలవ భరత్ దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మద్య అభిజిత్ లగ్నమందు శాస్త్రోక్తంగా పద్మావతీ శ్రీ వెంకటేశ్వర్ల కళ్యాణోత్సవం జరిపించారు. అనంతరం తల్లి చేత బాలిక శ్రీధన్య కు పసుపుతాడు కట్టి వివాహం జరిపించారు. ఈ వేడుక తిలకించేందుకు భక్తులు ఆంధ్ర కర్నాటక ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పలువురు దాతలు భక్తులకు మజ్జిగ, అన్నదానం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలసిన ఎల్ ఎం మోహన్ రెడ్డి

**అనంతపురం రూరల్, మే 15 ప్రభాతవార్త**



మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ముచ్చటిస్తున్న ఎల్ ఎం మోహన్ రెడ్డి

రాష్ట్ర మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎల్ ఎం మోహన్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు సతీష్ రెడ్డి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివరించడంతో పాటు అదే విధంగా రాజకీయ అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.

# కాలనీలో చేరిన వరద నీటిని దిగవకు తరలించాం

**అనంతపురం రూరల్,మే 15 ప్రభాతవార్త**



కాలనీలలో చేరిన వరద నీటిని దిగువకు తరలిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలోని సిపిఎం, బిజెపి కాలనీలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి వరద నీరు చేరడంతో ఆ వరద నీరును జెసిపి తో గండి కొట్టి దిగువకు తరలించడం జరిగిందని ఎంపీడీవో దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శియు. హిదయాతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి అక్కడ నివసించే ప్రజలు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయతీలో వరద నీరు చేరిన సిపిఎం, బిజెపి కాలనీలను పరిశీలించి అక్కడ చేరిన వరద నీరును జెసిపి ద్వారా దిగవకు తరలించి ఒక్కడే నివసించే ప్రజలకు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా వరద నీరు చేరిన కాలనీలలో నివసించే ప్రజలకు జరిగిన నష్టాన్ని గుర్తించి ఆ నష్ట వివరాలను ఎమ్మెల్యే పరిటాల సునీతకు, జిల్లా అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.

# వరద నీరు చేరిన ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి నాయకులు



వరద ప్రాంతాలలో పర్యటిస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, మే 15 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలోని సిపిఎం, బిజెపి కాలనీలలో వర్షపు నీరు చేరడంతో ఆ ప్రాంతాలలో టిడిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు, స్థానిక టిడిపి నాయకులతో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వర్షపు నీరు చేరిన కాలనీలలో పర్యటించి అక్క టి పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు కక్క ల పల్లి పంచాయతీలో వర్షపు నీ రు చేరిన సిపిఎం, బిజెపి కాలనీలలో పర్యటించి అక్కడ నివసించే ప్రజలను వారి సమస్యలను వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసునీ కాలనీ ప్రజలకు ధైర్యం చెప్పి, మీ సమస్యలను, మీకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి, టిడిపి నాయకులు పూజారప్ప, రామాంజనేయులు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి చేతుల మీదుగా నగదు పురస్కారం

**లేపాక్షి, మే 15 ప్రభాతవార్త**



మంత్రి చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకుంటున్న విద్యార్థి

లేపాక్షి మహాత్మజ్యోతిబాపులే గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన దివాకర్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ ఫలితాల్లో 984/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచాడు. దీంతో గురువారం విజయవాడలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవిత చేతుల మీదుగా విద్యార్థి దివాకర్ 20 వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు మెమొంటో అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాల విద్యాసంస్థల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ, లేపాక్షి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుందరరాజు, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 న వైస్ ఎంపీపీ ఎన్నిక

**కంబదూరు, మే 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 19న సోమవారం వైస్ ఎంపీపీ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, ఎంపిడిఓ సూర్య నారాయణలు తెలిపారు. ఎన్నికకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సర్వేలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల ను గుర్తించండి

పిల్లలకు సదరం స్లాట్ బుకింగ్ చేయించండి

ఏపీసి డాక్టర్ పి దేవరాజ్

**కొత్తచెరువు మే 15 ప్రభాతవార్త**



సర్వేలో ప్రత్యేక అవసరాలు పిల్లలను గుర్తిస్తున్న ఏపీసి , ఐఈఆర్పిలు దృశ్యం

కొత్తచెరువు మండల కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సర్వేను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి దేవరాజ్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి ఎం అరుణ మల్లికార్జున తదితరులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాల కోసం ఇంటింటికి తిరిగి పిల్లల వివరాలు సేకరించాలన్నారు ఈ సర్వేలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీపంలో ఉన్న భవిత సెంటర్లో చేర్చే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సదరం స్లాట్ బుకింగ్ చేయించి వారికి సర్టిఫికెట్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం అందించే సంక్షేమ పథకాలు ను పిల్లలు యొక్క తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు

# తల్లి,కొడుకులు అదృశ్యం...!

కేసు నమోదు చేసిన పోలీసులు...!

**ధర్మవరం, మే 15(ప్రభాతవార్త)**

పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన ఉమామహేశ్వరి, ఆమె కుమారుడు దనుష్కుమార్లు కనిపించలేదని వచ్చిన పిర్యాదు మేరకు అదృశ్యంకింద కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐరెడ్డప్ప తెలి పారు. ఉమామహేశ్వరి, దనుష్కుమార్లు ఈనెల 11వతేదీన ఇంటి నుండి బయటకు వెళ్లారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వాళ్ల వద్ద వెతికినా ప్రయోజనం లేదు. దీంతో ఉమామహేశ్వరి తండ్రి గురుమూర్తి గురువారం తన కుమార్తె, మనవడు కనిపించలేదని పిర్యాదుచేశారు. దీంతో గురుమూర్తి పిర్యాదు మేరకు కేసు నమోదుచేశామని సీఐ తెలిపారు.

# యువతిపై ఆకతాయిల వేధింపులు...!

ముగ్గురిపై కేసు నమోదుచేసిన పోలీసులు...!

**ధర్మవరం, మే 15(ప్రభాతవార్త)**

పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన ఒయువతిని షమీర్ వెంట పడుతూ వేధిస్తుండటంతోఆ యువతీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐరెడ్డప్ప తెలిపారు. వివరాల మేరకు షమీర్, అతనికి శ్రీనాథ్, అస్లీం అనేయువకులు తరచూ అమ్మాయి వెంటపడుతూ వేధిస్తున్నారని. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ యువతి పిర్యాదు మేరకు షమీర్, శ్రీనాథ్, అస్లీంలపై కేసు నమోదు చేసినట్టు సీఐ రెడ్డెప్ప తెలిపారు.

# కుల వివక్షపై కె.ఎస్.బాబు చేసిన పోరాటాలు చిరస్మరణీయం

-14వ వర్ధంతి కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు

**ఉరవకొండ, మే 15 ప్రభాతవార్త**



దివంగత కె.ఎస్.బాబు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉమ్మడి రాష్ట్రాల దండోరా మాజీ రాష్ట్ర అధ్యక్షులు దివంగత కె.ఎస్.బాబు ఆధ్వర్యంలో కుల వివక్షతపై జరిగిన ఉద్యమాలు చిరస్మరణీయమని ఎంఆర్పీఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణంలో గురువారం కె.ఎస్.బాబు 14వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల వివక్షత నిర్మూలణ, వర్గీకరణకై కె.ఎస్.బాబు రాజీలేని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజనల్ సభ్యులు కౌకుంట్ల రవి, ఎంఆర్పీఎస్ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, పార్లమెంట్ అధ్యక్షులు వెలిగొండ ఓబన్న, గౌరవాధ్యక్షులు ఎం.గంగాధర్, దళిత నాయకులు ప్యాపిలి ఎర్రిస్వామి, దోనేకల్లు మారెన్న, చీకలగుర్కి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు ముగ్గురు మంత్రులు రాక

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, మే 15, ప్రభాతవార్త**

రాష్ట్ర జలవనరులశాఖమంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర బీసీసంక్షేమశాఖ మంత్రివర్యులు సవితమ్మ ఈనెల 16వ తేదీన జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రజలవనరులశాఖమంత్రి వర్యులు అనంతపురంలో రేపటిరోజు ఒకకార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని రేపటిరోజు ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ తనిఖీ చేస్తారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లి నియోజకవర్గానికి బయలుదేరి వెళ్తారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ఈనెల 16 తేదీన ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మలక వేముల ముదిగుబ్బ క్రాస్ నుండి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ మెయిన్ కెనెల్ పనులను పరిశీలిస్తారు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఈ నెల 16వ తేదీన పెనుగొండ, అనంతపురం నందు పలు కార్యక్రమాలలో పాల్గొంటారు.

# అస్తవ్యస్తంగా బదిలీల ప్రక్రియ

**పుట్టపర్తి (కల్చరల్), మే 15, ప్రభాతవార్త**



వైయస్ఆర్టిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి రమణారెడ్డి, ఇంద్రనీల

గత 5 నెలల నుంచి ఉపాధ్యాయ సంఘాలతో వారం వారం సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నట్లు నమ్మించి చివరకు ప్రభుత్వము, అధికారులు మోసం చేశారని వైఎస్ఆర్టిపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వి.రమణ రెడ్డి , ఇంద్రనీల ఆరోపించారు. గురువారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రభుత్వం అధికారులు ఏమి చేయాలో అదే చేశారన్నారు. 117జీవో రద్దుచేస్తామని చెప్పి ఇప్పుడేమో ప్రత్యామ్నాయం అని దారుణమైన నిబంధనలు ప్రవేశపెట్టి ఉన్నత పాఠశాలలో 1:45 కు ఒక సెక్షన్ పెట్టకుండా దాదాపు 5000 మంది స్కూల్ అసిస్టెంట్ పోస్టు మిగులుగా చూపించి వారిని పి ఎస్ హెచ్ ఎం లుగా తిరిగి ప్రాథమిక పాఠశాలలకు పంపి 25నుంచి 30సంవత్సరాలు సర్వీస్ ఉన్న ఎస్ జి టి లకు ప్రమోషన్ లేకుండా ఎస్‌జిటిగానే పదవీవిరమణ పొందేవిధంగా అన్యాయం చేస్తున్నార న్నారు. ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులను వెనక్కు పంపుతామని చెప్పి ఇప్పుడు ఏకంగా 1 నుంచి 10 వరకు ఉన్నత పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు ఇదేక్కడన్యాయం. ముందేమో మాతృభాషను పరిరక్షించాలి పాఠశాలలో రెండు మీడియాలు వుండాలని నానా యాగి చేసి ఇప్పుడు ప్రపంచవిద్యార్థులతో పోటీపడాలంటే ఇంగ్లిష్‌మీడియం తప్పనిసరి అంటున్నారు మేము ఇంగ్లీష్ మీడియంకు వ్యతిరేకంకాదు కానీ సమంతరంగా తెలుగుమీడియంకూడా కొనసాగించాలి అప్పుడు అందరికిన్యాయం జరుగుతుంది. మిగులు ఉపాధ్యాయులను ఏ ప్రాతిపదకన కాంప్లెక్స్ టీచర్స్‌గా పంపుతారో స్పష్టతలేదన్నారు. ఇక్కడసీనియర్‌ఉపాధ్యాయులు అన్యాయానికి గురి అవుతారు. కావున వెంటనే బదిలీల నిబంధనలో మార్పులు చేసి ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థినిస్పత్తితగ్గించి, రెండు మీడియంలు ప్రవేశపెట్టి మిగులు ఎస్ఏలను అక్కడ సర్ది ఎస్‌జిటి లకు పిఎస్‌హెచ్ ఎంలుగాను లుగాను ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సమానపనికి సమావేన వేతనం కల్పించాలి...!

సమ్మె కరపత్రాలను విడుదల చేసిన సిఐటియు నాయకులు...!

**ధర్మవరం, మే 15(ప్రభాతవార్త)**

సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణలు పేర్కొన్నారు. ఈ మేరకు దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను గురువారం సీఐటీయూ, పారిశుద్యకార్మికసంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కులను కాపాడడం కోసం, నాలుగు కార్మిక కోడ్స్ రద్దుచేయాలని, కార్మికులకు రూ.26వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మిక విధానాన్ని రద్దు చేసి కార్మికులందరికి రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రవేటికరణ ఆపాలని, 8గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్చేశారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గు నాగరాజు, అనిల్, రాము, నాగవేణి, జయమ్మ, పోతలయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలంటూ తాసిల్దార్‌కు వినతి.

**గోరంట్ల మే 15 ప్రభాతవార్త**



తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గోరంట్లలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని మండల తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడంజరిగింది. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూగోరంట్లమండలం జనాభా, విస్తీర్ణం,గ్రామాలరీత్యా పెద్దమండలం. జిల్లా విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వసంస్థలు, జాతీయ రహదారులు, పరిశ్ర మలకు కేంద్రబిందువుగా అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతం వాణిజ్య పరంగా ప్రాధాన్యత సంచిరించుకోంది. గత 4 రోజులు క్రితం మండల కేంద్రంలో వ్యాపార సముదాయం అగ్నికి ఆహుతై సుమారు 50 లక్షల రూపాయల వరకు నష్టం జరుగుతున్న ఫైర్ వాహనం చిట్టచివరి వరకురాలేదు. ప్రజలు, ప్రభుత్వయంత్రాంగం అయ్యోఅనడంతప్ప నివారించలేకపోయారు. గతంలోకూడా నాసన్‌సంస్థలో అగ్నిప్రమాదంవల్ల నష్టం జరిగింది. మండలంలో ఇప్పటికే అనేకఅగ్నిప్రమాదాలు జరిగన సంఘటనలుఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులురీత్యా గోరంట్లమండలంలో ప్రత్యేక ఫైర్ స్టేషన్ అవసరంఉంది. వాటిఏర్పాటుకు అవసరమైనచర్యలు ప్రతిపాద నలు, ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లాలని రాతపూర్వకంగా తహసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన తహసిల్దార్ గారు కచ్చితంగా ఫైర్ స్టేషన్ అవసరం ఉంది. ప్రత్యేక చర్యతీసుకుని ఉన్నతాధికారులద్వారా ఫైర్ స్టేషన్‌ఏర్పాటుకు నివేదిస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దన్న, జిల్లాకమిటీసభ్యులు స్వర్ణలత, భవననిర్మాణ కార్మికసంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి ముద్దల వెంకటరమణప్ప, మహబూబ్ బాషా, బాబాజాన్, మక్బూల్ బాషాలు పాల్గొన్నారు.

# అతి సారము, క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**శ్రీ సత్యసాయి జిల్లా వైద్యము మే 15 ప్రభాతవార్త**



అతిసార క్షయ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పుట్టపర్తి పరిధిలోని నిడిమామిడి గ్రామం మరియు చిత్రావతి గుట్ట వద్ద అతిసారంవ్యాధి (డయేరియా), క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సమాజిక ఆరోగ్య అధికారి నాగేష్, డిటిసి సూపర్వైజర్ అభీద్ భాష ప్రజలకు అవగాహన కల్పించారు.అతి సారము అనగా రోజుకు మూడు సార్లకు మించి నీరు లాగా మలవిసర్జన జరగడం, వికారం, వాంతులు, డీహైడ్రేషన్, జ్వరం, అలసట, కాళ్లు చేతులు లాగడం, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయని వారు వివరించారు. వైరస్‌లు, బాక్టీరియాలు మరియు పరాన్నజీవుల వల్ల ఈ వ్యాధి సంభవించవచ్చునని, కలుషితమైన నీరు త్రాగడం, బహిరంగ మలవిసర్జన వంటి కారణాలు దీనికి దారితీస్తాయని తెలియజేశారు.అతి సారము బాధితులు ఆల్కహాల్, కాఫీ, కార్బొనేటెడ్ పానీయాలు, వేయించిన ఆహార పదార్థాలు, తీపి పదార్థాలు తీసుకోకూడదని సూచించారు. బదులుగా పల్చటి మజ్జిగ, గంజి, జావ వంటి సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, కాచి వడబోసిన నీరు తాగడం, వర్షాకాలంలో నీటి ట్యాంకులను క్లోరినేట్ చేయడం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు.క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు పైగా దగ్గు, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి ఉన్నవారికి ఉచిత వైద్య సేవలు, పోషకాహారానికి నెలకు రూ. 6000 మద్దతు లభిస్తుందని, వారి కుటుంబ సభ్యులకు సి వై డి బి పరీక్షలు నిర్వహించ బడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ చంద్రకళ, టి బి హెచ్ వి రాజేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు మంజులవాణి, జ్యోతి, ఆశా కార్యకర్తలు నాగరత్నమ్మ, నిర్మలా, మమతాజ్, హసీనా పాల్గొన్నారు.

# పాలిసెట్లో 94.03 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు...!

**ధర్మవరం, మే 15(ప్రభాతవార్త)**

సత్యసాయిజిల్లాలో పాలిటెక్నిక్ డిప్లమా ప్రవేశానికి నిర్వహించిన పాలిసెట్ ఫలితాల్లో 94.03 శాతం ఉత్తీర్ణత సాదించినట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళావాల ప్రిన్సిపల్ సురేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో బాలురు 2704, బాలికలు 1989 మంది మొత్తం 4693 మంది పరీక్షలు రాశారు. ఇందులో బాలురు బాలురు 2510, బాలికలు 1903 మంది ఉత్తీర్ణత సాదించారన్నారు.

# ఏపి ఈ సెట్ ఫలితాలు విడుదల

## - సత్తా చాటిన బాలురు - క్వాలిఫై అయిన 93.26శాతం విద్యార్థులు

అనంతపురం సిటీ, మే 15 ప్రభాతవార్త

ఎపి ఈ సెట్ 2025 ఫలితాలను గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ట్విట్టర్ ద్వారా విడుదల చేయగా, ఏపి ఈసెట్ చైర్మన్, జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు జేఎన్‌టియుఏలో అధికారికంగా విడుదల చేశారు. ఏపి ఈ సెట్‌కు 34,228 మంది విద్యార్థులు హాజరు కాగా 31,922 మంది క్వాలిఫై కాగా, 93.26 శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లుచైర్మన్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. ఏపి ఈసెట్‌లో బాలురు అత్య ధిక విభాగాలలో మొదటి ర్యాంక్‌లను సాధించారు. అగ్రికల్చర్, ఇంజినీ రింగ్ విభాగంలో నళిని, బయోటెక్నాలజీలో దాసరి భవాని శంకర్, సెరామిక్ టెక్నాలజీలో కార్తిక్, కెమికల్ ఇంజినీరింగ్‌లో శశాంక్, సివిల్ ఇంజినీరింగ్‌లో బాలరాజు, కంప్యూటీర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో శ్రీరామతేజ, ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మాకర్, ఎలక్ట్రానిక్, కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రేవతి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎస్టిమెంట ేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రాకేష్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో కార్తిక్, మెటలాజికల్ ఇంజినీరింగ్ విభాగంలో అభిషే క్, మైనింగ్ ఇంజినీరింగ్ విభా గంలో బాలమహేష్, డిఎస్‌సి మేథమేటిక్స్‌లో గంగాభ వాని, ఫార్మసీ విభాగంలో కీర్తిలు మొదటి ర్యాంకులు సాధిం చారు. పరీక్ష ఫలితాల కార్యక్ర మంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, కన్వీనర్ దుర్గా ప్రసాద్, భాను మూర్తి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఏపి ఈ సెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సెట్ చైర్మన్ సుదర్శన్‌రావు

# ప్రాథమిక పాఠశాలలను కాపాడుదాం - ఆప్టా నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో జిఓ117కు ప్రత్యామ్నంగా విడుదల చేసిన జిఓలలో ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలలో 1:30 ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని పాటించడం జరిగిందని ఆప్టా నేతలు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల ఏకోపా ధ్యాయ పాఠశాలుగా మిగిలి పోతాయి. మన అనంతపురం జిల్లాలోని దాదా పుగా 500పైగా పాఠశాలలో ఏకోపాధ్యాయ పాఠశాలుగా రాబోతు న్నాయి. రాబోయే కాలంలో అవి జీరో ఎన్‌రోల్‌మెంట్‌కు మారిపోయి శాశ్వ తంగా మూతపడే అవకాశం ఉందని మా సంఘము ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసి యేషన్ ఆప్టా పక్షాన అనేక వినతులు సమర్పించిన ఈ విషయంలో అధికా రులు పెడచెవిన పెట్టడం జరిగిందని, సబ్జెక్టు టీచర్లుగా ఉన్న స్కూల్ అసిస్టెం ట్‌లను బోధన కోసం ప్రాథమికోన్నత పాఠశాలలో వారి సేవలను వాడుకొని, ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్ కల్పించి నియమి ంచాలి అని డిమాండ్‌చేశారు. అయితే వారిని వెనక్కి నెట్టేయటం జరిగింది. ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌లను పూర్తిగా తొలగించి అక్కడ ఉన్న 6, 7, 8 తరగతులు విద్యార్థులకు విషయ నిపు ణులు యొక్క సేవలు దూరం చేయడం జరిగిందన్నారు. మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారాలోకేష్ బాబు ఇప్పటికైనా చొరవ తీసుకోవాలని ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలలో 1 : 20 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పాటించడం, ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్ కల్పించి ప్రధానోపాధ్యా యుడుగా నియమించాలి, ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తి స్థాయిలో స్కూల్ అసిస్టెంట్‌లను కేటాయించాలని, ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా గుర్తించాలి అనే ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసి యేషన్ (ఆప్టా) డిమాండ్‌లను నెరవేర్చాలి అని, పాఠశాలలను ప్రయోగ శాల గా చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చర్యలు ఆపాలి ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్.మురళీమోహన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరత్నం, ఆర్థిక ప్రధాన కార్యదర్శి శంకర్ మూర్తి పత్రికాముఖంగా డిమాండ్ చేశారు.

# డెంగీ వ్యాధి పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి : డాక్టర్ ఈ .భ్రమరాంబ దేవి

అనంతపురం వైద్యం మే 15 ప్రభాతవార్త

రాబోయే వర్షాకాలపు సీజన్లో డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి డెంగ్యూ ని కట్టడి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబా దేవి ఆదేశించారు. నేడు జాతీయ డెంగ్యూ దినోత్సవం మే 16 పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ,జిల్లా మలేరియా అధికారి డి. ఓబులుతో కలసి బ్యానర్, గోడ పత్రికను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మలేరియా విభాగంలో పనిచేయుచున్న సబ్ యూనిట్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, పీహెచ్సీల సిబ్బంది ఈ వర్షాకాల సీజన్ ప్రారంభా నికి ముందే ముందస్తు జాగ్రత్తలు చేపట్టి డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించి డెంగ్యూ వ్యాధిని కట్టడి చేయాలని అన్నారు. మలేరియా విభాగాధిపతి ఓబులు మాట్లాడుతూ లోలయింగ్ ప్రాంతాలను గుర్తించి లా ర్వాలను నాశనం చేయడం, దోమల ఉత్పత్తిని తగ్గించడం, ఫ్రైడే డ్రై డే,వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లడం ద్వారా డెంగీ వ్యాధి ప్రబల కుండా చేయవచ్చునని తెలియ జేశారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి డెంగ్యూ వ్యాధిని గురించి వివరించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి.యుగంధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నారాయ ణస్వామి,డాక్టర్ విష్ణుమూర్తి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, ఆఫీసు సూపరిండె ండెంట్ శ్రీలత, సబ్ యూనిట్ అధికారి మద్దయ్య,సూపర్వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి,రమేష్, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డెంగీ వ్యాధి అవగాహన పోస్టర్లను విడు దల చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

# ఉపాధి కూలీల బకాయి వేతనాలను ఇవ్వాలి

బుక్కరాయసముద్రం, మే 15 ప్రభాతవార్త

ఉపాధికూలీల పది వారాల బకాయి వేతనాలను వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడి వో కార్యాలయం ఎదుట ధర్నా ని ర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రెక్కల కష్టం మీద ఆధారపడిన కూలీలకు ఉపాధి హామీచట్టం కల్పించిన పనులు ఎంతో ఉప యోగకరంగా ఉన్నాయి.పనులు చేసిన కూలీలకు 15 రోజుల్లో వేతనాలు చెల్లి ంచాలని చట్టంలో ఉన్నప్పటికీ గత 10 వారాలుగా చేసిన పనులకు వేతనా లు ఇవ్వ లేదని, మేట్లకు పారితోషకం ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పనికల్పించాలని పనికి పోయిన రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి, కూలీలకు కల్పించాల్సిన సౌకర్యాలు గడ్డపార, గంప, పార, మంచి నీళ్ళు,టె ంట్లు ఇవ్వాలని అడిగిన వారందరికి పనులు కల్పించాలని కోరుతూ డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడివో సాల్మన్‌రాజ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగలింగమ య్య, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర,దాసరి వెంకటేష్, మణెమ్మ, గోవిందు,నరసిం హులు,వెంకట్రా ముడు,వీర్నారప్ప, ఓబుల పతి,అంజలి, నీరజ,లక్ష్మిదేవి,సరోజమ్మ,జ్యోతి,చెన్నమ్మ,నాగజ్యోతితదితిరులు పాల్గొన్నారు.



ఎంపీడివోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధికూలీలు

# చిన్నజలాలపురం గ్రామంలో బోదకాలు వ్యాధి రక్త నిర్ధారణ పరీక్షలు

శింగనమల, మే 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర ్యంలో తరిమెల వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బ ంది కలిసి ఆరు బృందా లుగా ఏర్పడి గురువారం రాత్రి చిన్న జలాలపురం గ్రామంలో ముం దస్తు చర్యగా బోదకాలు వ్యాధి నిర్ధారణ కొరకు ప్రజల నుంచి 304 రక్త నమూ నాలను సేకరించి, తరిమెల పిహెచ్‌సి ల్యాబ్‌కు పంపారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఫైలేరియా వ్యాధికి సంబంధించిన మైక్రో ఫైలేరియా పరాన్న జీవి రాత్రి పూట మాత్రమే మనిషజ శరీరంలోని ఉపరి తల రక్త ప్రవాహంలో సంచరిస్తూ ఉంటాయి. కనుక రక్త పరీక్షల కొరకు రక్త పూతల సేకరణ, రాత్రి పూట మాత్రమే సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మలేరి యా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్‌వైజర్, సిబ్బంది నూర్ బాషా, శ్రీధర్ మూర్తి, సిహెచ్ఓ గంగాధర్, సూపర్‌వైజర్ అశ్వర్థ నారాయణ, సచివాలయ ఏఎన్ఎంలు శైలజా, వరలక్ష్మి, ఆశాబి, జయమ్మ, ప్రమీళమ్మ, రామాంజినమ్మ, హేమలత, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, గీత, మోహన మ్మ, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, రామలక్ష్మి, ఆదిలక్ష్మి, లక్ష్మికళ, స్వాతిభాయి, కవిత, మదర్‌బి తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

# మంత్రి నారాలోకేష్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


మంత్రి నారాలోకేష్‌కు పూల బొకేను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మే 15 ప్రభాతవార్త

రాష్ట్ర పాఠశాల విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారాలోకేష్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం గుత్తిలో శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆయనను కలిసి మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.

# గంటాను కలిసిన బలిజ సంఘం నాయకులు

అనంతపురం వైద్యం, మే 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి భీమిలి నియో జకవర్గం ప్రస్తుత ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు ఒక వివాహం నిమిత్తం అనంతపురం జిల్లా పర్యటనకు రాగా ఆయన ను అనంతపురం జిల్లా బలిజ సంఘం నాయకులు కాయగూ రల లక్ష్మీపతి, రాయలసీమ బలిజ మహ సంఘం గౌరవ అధ్యక్షులు పాము రాయి వెంకటేష్ ,సీనియర్ నాయకులు పేరూరు శ్రీనివాసులు, కాసెట్టి సంజీవ రాయుడు ,గ్రంధే దివాకర్ మధుసూదన్, గుర్రం నాగభూషణం, వెన్నెల కృష్ణలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగత పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా బలిజల రాజకీయ, ఆర్థిక ,సామాజిక పరిస్థితుల గురించి బలిజ సంఘం నాయకులతో గంట ముచ్చటించారు. గంటా శ్రీనివా సరావు జిల్లా పర్యటనకు రావడం సంతోషకరమైన ఈ సందర్భంగా నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.


ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను కలిసిన బలిజ సంఘం నాయకులు

# 88 శాతం ఓటుకు ఆధార్ అనుసంధానం

## - తహశీల్దారు బ్రహ్మయ్య

శింగనమల, మే 15 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా ఓటుకు ఆధార్ అనుసంధానం 88 శాతం పూర్తి అయినట్లు తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యా లయంలో అఖిల పక్ష పార్టీలో నియోజకవర్గ ఎన్నికల అధికా రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ఫారం 8తో నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి ఓటు మార్చుకోవచ్చని, ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలింగ్ స్టేషన్‌కు కూడా ఓటు మార్చుకోవచ్చన్నారు. 1200 ఓట్లు కన్నా మించి ఉంటే మరో పోలింగ్ బూత్‌కు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చిందని, గతంలో ఇది 1500 వరకు ఉండేదన్నారు. ప్రతి నెలా రెండో వారం అన్ని పార్టీలతో ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, ఇడిటి కాను, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి, టిడిపి నాయకుడు సి.వెంకటేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎన్‌వి.నారాయణ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

# వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ గ్లోబల్ కనెక్ట్ పర్యటనకు ఆక్లాండ్‌లో ఘన స్వాగతం

శింగనమల, మే 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ విభా గ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి న్యూజి లాండ్‌లో ని ఆక్లాండ్ విమానా శయానికి గురువారం చేరుకున్నారు. ఆయ నకు వైఎస్ఆర్ సిపి న్యూజిలాండ్ కన్వీనర్ నెల్లూరు బుచ్చిబాబు, కో కన్వీనర్లు ఎద్దుల ఆనంద్, దేగ పూడి సమంత్ నేతృత్వంలో న్యూజిలాండ్ టీం ఘన స్వాగతం పలికింది. ఈ పర్యటనలో భాగంగా మే 17న ఆక్లాండ్‌లో గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ నిర్వ హించనున్నారు. ఈసమావేశంలో వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మో హ న్‌రెడ్డి చేసిన ప్రజా పాలన తత్వాన్ని అభివృద్ధి విజయాలను ప్రపంచం దృష్టి కి తీసుకెళ్లే దిశగా చర్చించనున్నట్లు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.


ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

## వైద్యశాఖ ఉద్యోగాల మెరిట్ పై అభ్యంతరాలను తెలియజేయండి

అనంతపురం వైద్యం మే 15 ప్రభాతవార్తజిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని నేషనల్ హెల్త్ మిషన్ లో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ చేసుకున్న అభ్యర్థుల మెరిట్ లిస్టును ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి తెలిపారు ఈ మెరిట్ లిస్టు పై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు ఆధారాలతో జతచేస్తూ ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లా వైద్యాధిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు

# నేడు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ మళ్లింపు

## - ప్రజలు సహకరించి ట్రాఫిక్ మళ్లింపు నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి

## - అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు వెల్లడి

అనంతపురం, మే 15, ప్రభాతవార్త బ్యూరో

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూతురు వివాహం శుక్రవారం స్థానిక శ్రీనగర్ కాలనీ శివారు ప్రాంతంలో నిర్వహిస్తున్నారు.ఈ వివాహ వేడుకలకు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు, అధికారులు, జిల్లా ప్రజలు భారీ ఎత్తున హాజరవుతున్నారు.ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుండీ సాయంత్రం 4:00 గంటల వరకు అనంతపురం నగరంలో చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపు ఇలా ఉంది. ఆలమూరు రోడ్డు, రుద్రంపేటల మీదుగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కూతురు వివాహ వేడుకలకు హాజరయ్యే వారు స్థానిక డీమార్ట్ సర్వీస్ రోడ్డు నుండీ కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు, బళ్ళారి బైపాస్, నడిమి వంక మీదుగా టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, తెలుగుతల్లి విగ్రహం,పవిత్ర మార్ట్, 80 ఫీట్ రోడ్ మీదుగా వివాహ మంటపానికి చేరుకోవాలి. అదేవిధంగా కళ్యాణదుర్గం బైపాస్, బళ్ళారి బైపాస్ నుండి వివాహానికి వచ్చే వారు నడిమి వంక మీదుగా టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, తెలుగుతల్లి విగ్రహం, పవిత్ర మార్ట్, 80 ఫీట్ రోడ్ మీదుగా వివాహ మంటపానికి చేరుకోవాలి. అలాగే బెంగళూరు వైపు నుండి వచ్చే ప్రముఖుల వాహనాలు మినహా మిగితా వాహనాలు రుద్రంపేట వద్ద సర్వీసు రోడ్డుపై గానీ, తపోవనం సర్కిల్ వద్ద గానీ దిగకుండా నేరుగా జాతీయ రహదారిపై సోమలదొడ్డి వద్ద అండర్ పాస్ రహదారిలో యూటర్న్ తీసుకుని తిరిగి సర్వీస్ రోడ్డు మీదుగా హైవేపై ప్రయాణించి తపోవనం సర్కిల్ వద్ద సర్వీస్ రోడ్డు మీదుగా బళ్లారి బైపాస్, నడిమి వంక మీదుగా టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, తెలుగుతల్లి విగ్రహం, పవిత్ర మార్ట్, 80 ఫీట్ రోడ్ మీదుగా వివాహ మంట పానికి చేరుకోవాలి. అదేవిధంగా బెంగుళూరు వైపు వెళ్లాలనుకునే వాహనా లు బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్ అండర్ పాస్ ల గుండా రవి పెట్రోల్ బంకు ముందు జాతీయ రహదారిపై చేరుకొని వెళ్లాలి. రుద్రంపేట సర్కిల్ వైపు వెళ్లకూడదు. అదేవిధంగా... అనంతపురం నగరం నుండీ బెంగు ళూరు వెళ్లే వాహనాలు రాంనగర్, రుద్రంపేటల మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలి వివాహానికి వచ్చే వాహనాలు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయవలెను...కావున ప్రజలందరూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ వారికి సహకరించా ల్సిందిగా అనంతపురం డిఎస్పి శ్రీనివాసరావు తెలియజేశారు.

# వైఎస్.అనిల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

అనంతపురం సిటీ, మే 15 ప్రభాతవార్త

వైఎస్.అనిల్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సన్ని హితుడు జిల్లా ప్రభుత్వ ఆసు పత్రి వద్ద అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. మాజీ సీఎం వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి సోదరుడైన వైఎస్.అని ల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన సన్నిహితుడు పార్నపల్లి రమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రోగు లకు, వారి సహాయకులకు, పేదలకు అన్నదానం నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుని ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఎల్లుట్ల మారుతినాయుడు, దిలీప్ రెడ్డి, యతేంద్ర చౌదరి, నాని తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న వైఎస్.అనిల్‌రెడ్డి సన్నిహితులు

## పండ్ల చెట్ల పెంపకంకు దరఖాస్తులు ఆహ్వానం

## - ఉపాధి హామీ ఎపిఓ పోలేర

కూడేరు, మే 15 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎఫ్‌వై 20252026 ఆర్థిక సంవత్సరానికి గాను పండ్ల తోటల పెంపకానికి మండలంలోని 14 పంచాయతీల చిన్న, సన్న కారు రైతులు ఐదు ఎకరాలలోపు ఉన్న వారం దరూ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఏపీఓ పోలేరయ్య విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.


ఉపాధి హామీ ఎపిఓ పోలేర

## రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికల విడుదల

కూడేరు, మే 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అ ఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మే 20వ తారీఖున దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా గోడ పత్రి కలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభు త్వం ఏర్పాటు చేసిన నూతన వ్యవసాయ చట్టానికి వ్యతిరేకంగా మే 20వ తేదిన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ హార్తల్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోజు మండలంలో ఉన్న అన్ని కార్మిక రంగాల కార్మికులు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎమ్మెస్ జిల్లా నాయకులు కామ్రేడ్ రాయుడు, మండల అధ్యక్షులు కామ్రేడ్ సంజప్ప, మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు కామ్రేడ్ సుబ్బరాయుడు, కమిటీ సభ్యుడు కామ్రేడ్ ఆంజనేయులు, కలగళ్ల గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

# ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

కదిరి, మే 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మార్‌బిఎస్ కళ్ళాబృందంచే స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిఎలా వ్యాపిస్తుంది, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా జీవించాలన్న దానిపై కళా బృందం వారు వివరించారు. సుఖ వ్యాధులు, ఎయిడ్స్, క్షయ వ్యాధి గురించి కండోమ్ ఉపయోగంపై ఎయిడ్స్ యాక్ట్ 2017పై ప్రజల్లో విస్తృతం గా కళాబృందం వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి వెంకటేశ్వర్ చౌద రి, అరుణ, మల్లికార్జున, వైద్య సిబ్బంది,జనజాగృతి, టియు ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, నీరజ, అశ్విని, నిర్మలదేవి, రమాదేవిలు పాల్గొన్నారు.


ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం

# పలువురు బైండోవర్

కదిరి, మే 15 ప్రభాతవార్త

బస్సు, లారీలను ఆపీ ఇబ్బందులు పెడుతున్న వారిని ముగ్గురు వ్యక్తులను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన మారుతి, పోలినేని శ్రీనివాసులు, కోళ్ల బెనర్జీతోపాటు మరికొంత మంది కదిరి నియోజకవర్గంలో ఇతరుల పేర్లుచెప్పి బస్సు, లారీలను ఆపి వసూళ్లకు పాల్పడుతున్న విషయంపై బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం అయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షకు 376 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

ఇంటర్మిడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో గురువారం జరిగిన పరీక్షలకు ఉదయం (జనరల్ విద్యార్థులు) 9021 గాను 8645 మంది హాజరు కాగా 376 మంది గైర్హాజర్ కావడం జరిగిందని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్ష ణాధికారి యం. వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 236 గాను 227 హాజరు, 09 మంది గైర్హాజం యారన్నారు. మద్యాహ్నం జరిగిన జరిగిన పరీక్షలకు 1172 గాను 1125 మంది హాజరు కావడం జరిగినది, 47 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఒకేషనల్ విద్యార్థులు 61 గాను 58 మంది హాజరు కావడం జరిగినది. 3 మంది గైర్హాజర్ కావడం జరిగినది. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 06 పరీక్షాకేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 5 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 4 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 11 పరీక్షాకేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందని ఆయన తెలియజేశారు.

## శ్రీషిరిడిసాయినాథునికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిటౌన్, మే 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరములో శ్రీషిరిడిసాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలతో పాటు మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మే 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని విజ యనగర్‌కాలనీలో వెలసిన శ్రీగంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో గురువారం ఎమ్మె ల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నా రు. ముందుగా ఆలయ నిర్వా హకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి అర్చకులు అమ్మవారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మే 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో వున్న బొజ్జ య్య కళ్యాణమండపంలో గురు వారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన నూతన వధూ వరు లను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అం దచేసి శుభాకాంక్షలు తెలియచేశా రు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# మజ్జిగ కేంద్రం ఏర్పాటు

తాడిపత్రిటౌన్, మే 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని కోర్టు ఎదురుగా మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ వేసవి తాపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనుల మీద పలు గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఈ మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నాయకులు సత్యప్రసాద్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, అరవింద నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

# అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

## - ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

పుట్లూరు, మే 15 ప్రభాతవార్త

అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న పంట లకు తక్షణమే నష్టపరి హారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురై తుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో సంభవించిన అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న పంటలకు 24 గంటల్లో నష్టపరి హారం ఇచ్చి ఆదుకుంటామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఒక్క పైసా కూడా అందించలేదన్నారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను పరామర్శిం చడానికి వచ్చిన సందర్భంగా మండలంలోని కడవకల్లు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి.జమలయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు విటి రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటలు కోటలు దాటుతున్నాయే తప్పా ఆచరణకు నోచుకోవటం లేదని విమర్శించారు. గత రెండు నెలల నుండి రాష్ట్రంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల వాన వల్ల దాదాపు 15 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు, ఉద్యాన పంటలైన అరటి, మామిడి, దానిమ్మ, చీని, బొప్పాయి తదితర పంటలు 5 వేల ఎకరాల్లో దెబ్బతిన్నాయన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే తీరా చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వానల వల్ల పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పరిహారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. తక్షణమే ఆహార పంటలకు 30 వేలు, ఉద్యానవన పంటలకు 75 వేలు, వాణిజ్య పంటలకు, లక్ష రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల, అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల ఈ ఏడాది రైతులు, కౌలురైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. అనంతపురం జిల్లాలో పండించిన ధాన్యాన్ని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దానివల్ల 82 కిలోల బస్తాను 1800 లకు అమ్ముకోవాల్సి ఉండగా కేవలం 1300 నుండి 1400 రూపాయలకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ధాన్యం పండిన ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరల ప్రకారం సేకరించాలని పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం పుట్లూరు మండలం అధ్యక్షులు ఎన్. గోపాలకృష్ణ, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుల్లాయప్ప, రైతు సంఘం ఉపాధ్యక్షులు బి.చిన్ని కృష్ణుడుయాదవ్, మండల రైతు సంఘం నాయకులు బి. ఓబులరెడ్డి, కె.పెద్దముని, బి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపి కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

